పైపులైన్ల ఆధునీకరణకు చర్యలు

- పూల్‌బాగ్‌లో రూ. 17 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్


డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, జూన్ 15: నియోజకవర్గంలో జనాభాకు అనుగుణంగా మంచి నీటి, డ్రైనేజీ పైపులైన్లను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటునట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ప్రజలు రాజకీయాలకు అతీతంగా జరిగే అభివృద్ధి నిర్మాణ పనులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలో గల పూల్‌బాగ్‌లో రూ. 17 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, జలమండలి డీజీఎం కార్తిక్ రెడ్డి, సెక్షన్ మేనేజర్ శ్రీధర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. కొన్నేండ్ల నుంచి పురాతన మంచి నీటి, డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణం కారణంగా నిత్యం కలుషిత నీటి సరఫరా, డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు పూల్‌బాగ్ బస్తీలో కలుషిత నీటి సరఫరా జరగకుండా జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైపులైన్ వేయడం జరుగుతుందని తెలిపారు. నూతన డ్రైనేజీ పైపులైన్ నిర్మాణంతో స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. బస్తీలో ఎలాంటి సమస్యలు ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, బీజేపీ నాయకుడు జి. రవీందర్ పాల్గొన్నారు.

పార్టీని మరింత బలోపేతం చేస్తాం..

శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి, జూన్ 15 : పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు ఉంటుందన్నారు. శనివారం బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌ను సన్మానించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, సంతోష్, సాయి చాణిక్యరెడ్డి, సాయియాదవ్, కల్యాణ్ పాల్గొన్నారు.

నిబంధనలు కఠినతరం చేయాలి

మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 15 : వైన్ షాపులకు పర్మిట్‌రూం అనుమతులు ఇవ్వడంతో బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు నష్టపోతున్నారని బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. దామోదర్‌గౌడ్ అన్నారు. శనివారం ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వైన్‌షాపుల నిబంధనలను కఠినతరం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దామోదర్‌గౌడ్ మాట్లాడుతూ.. వైన్‌షాపుల సమయ పాలనను తగ్గించాలని, లిక్కర్ పైన సెస్‌ను తొలగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని దామోదర్‌గౌడ్ వెల్లడించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వి.బాలరాజ్‌గౌడ్, యం.జైపాల్‌రెడ్డి, విజయకుమార్‌గౌడ్, రామకృష్ణ, రాజుగౌడ్, సుదాకర్‌గౌడ్, ఎం. శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత విద్యాబోధన

అడ్మిషన్ పత్రాలు ఇస్తున్న ఆశీష్‌కుమార్‌యాదవ్

అబిడ్స్, జూన్ 15 : నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన అందించేందుకు గాను ఉచిత విద్యా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆశీష్‌కుమార్‌యాదవ్ అన్నారు. ఆశీష్‌కుమార్ విద్యా దీవెనలో భాగంగా శనివారం నిర్వహించిన విద్యా శిబిరంలో పేద విద్యార్థినులకు ఇంటర్, డిగ్రీ ల్లో ఉచితంగా అడ్మిషన్ పత్రాలు అందజేశారు. గోషామహల్ నియోజకవర్గంలో అత్యధిక మురికి వాడలు ఉన్నాయని వారు తమ పిల్లలను చదివించ లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారిని గుర్తించి ఉచితంగా విద్యాబోధనను అందించనున్నామని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, కోటి శైలేశ్ కురుమ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం..

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ కమిషనర్ దేవసేన అన్నారు. శనివారం గన్‌ఫౌండ్రీలోని ఆలియా ప్రభుత్వ మోడల్ పాఠశాలలో భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సంఘం కార్యదర్శి స్వామి మునీశ్వరానందతో కలిసి 220 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందించడం అభినందనీయమన్నారు.

- సుల్తాన్‌బజార్

సన్మానం

టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీని టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్ శాలువా, గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అసోసియేట్ అధ్యక్షుడు డేవిడ్, కోశాధికారి ప్రేమ్, ఉపాధ్యక్షుడు రవి, సంయుక్త కార్యదర్శి జయంతిరెడ్డి, సభ్యులు ముజాహిద్‌అలీ, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వైదిక్ శస్త్ర, సభ్యులు బి. శంకర్, ఏపీఆర్‌వో మహ్మద్ వహీద్, మాజీ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబ్‌హుస్సేని, సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌ను టీఎన్జీవో భవన్‌లో టీజీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి, టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు కృష్ణాయాదవ్, టీఎన్జీవో సంయుక్త కార్యదర్శి కొండల్‌రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ సనత్‌నగర్ ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ వేమారెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రేనింగ్ ఫోరం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి , ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి చాంద్‌పాషా కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు.

-సుల్తాన్‌బజార్

అబిడ్స్ : టీఎన్‌జీఓస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని సన్మానించి అభినందనలు తెలిపిన టీసీటీఎన్‌జీఓస్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రహమత్‌అలీ, అసోసియేట్ అధ్యక్షుడు హరిప్రసాద్, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మధు

నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల శతజయంతి

కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, జూన్ 15 : కళా మంజరి, నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో సంగీత, సాహిత్య, అవధాని నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల శత జయంతి సభ తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. సాహితీ, సంగీత సమార్చన శీర్షికన నిర్వహించిన అష్టావధానంలో అవధానులు యజ్ఞం శెట్టి ఉమామహేశ్వరరావు, యన్‌సీహెచ్ శ్రీరామ చక్రవర్తి, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర సందేహాలను పూరించి నివృత్తి చేశారు. కృష్ణమాచార్యుల ప్రశిష్య బృందం పలుకీర్తనలను గానం చేసి ప్రశంసలందుకున్నారు. అనంతరం జరిగిన సభలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి, అవధానులు డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావు, డాక్టర్ జి.ఎం రామశర్మ, మరుమాముల వెంకటరమణ శర్మ పాల్గొని కృష్ణమాచార్యులు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని వేమరాజు విజయకుమార్ సమన్వయం చేశారు.

అలరించిన సినీసంగీత విభావరి

రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కవి శ్రీశ్రీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. శశిరేఖ, హిమజ, విజయ్‌కుమార్, ఖాసిం, ప్రభాకర్‌రావు, అంబదాస్ అలపించిన మధుర గీతాలు అలరించాయి. కార్యక్రమానికి ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ డాక్టర్ వీడీ రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని గాయకులను సన్మానించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి, రాగరాగిణి సాహితీ సంస్థ అధ్యక్షురాలు ఎం.వి. రమణకుమారి, ప్రధాన కార్యదర్శి ఎం.వి. సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

- ముషీరాబాద్

ఐసీఏఐ సభ్యుల మాక్ ట్రిబ్యునల్ పోటీలు

ఐసీఏఐ హైదరాబాద్ ఎస్ఐఆర్‌సీ బ్రాంచ్ సభ్యుల కోసం ఆదివారం నాంపల్లిలోని కార్యాలయంలో మాక్ ఇన్‌కం ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(ఐటిఏటి) న్యాయస్థానంలో మాక్ ట్రిబ్యునల్ పోటీని శనివారం సాయంత్రం నిర్వహించింది. అకౌంటెంట్ సభ్యుడు మధుసూదన్ సాద్డియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జుడీషియల్ సభ్యుడు నరసింహాచారి, అకౌంటెంట్ సభ్యుడు లలిత్ కుమార్ పాల్గొన్నారు. విజేతలు, రన్నరప్‌ను సత్కరించారు. పోటీలో నారాయణ తోష్నివాల్, ప్రియానవందర్, సయ్యద్ సదక్, సాయి సౌరబ్ కేసాని, షేరియస్వి బి, అలీ దేహ్లాని విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ బ్రాంచ్ కమిటీ చైర్మన్ రవిశంకర్‌రెడ్డి, కార్యదర్శి గిర్ధారిలాల్ తోష్నివాల్, కోశాధికారి శరణ్‌కుమార్ ఉప్పలపాటి, దీపక్ లడ్డా, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

- తెలుగుయూనివర్సిటీ

గ్యాస్ రీఫిల్లింగ్.. వ్యక్తుల అరెస్ట్

కాచిగూడ, జూన్ 15: కారుషెడ్‌లో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న ఐదుగురిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన పకారం.. చెప్పల్ బజార్‌కు చెందిన అశ్విన్‌కుమార్, ఉప్పుగూడకు చెందిన జగన్‌మోహన్‌రెడ్డి. అంబర్‌పేటకు చెందిన కుర్వా ఆనంద్. కుద్బిగూడకు చెందిన రాహుల్. చెప్పల్‌బజార్‌కు చెందిన బి.ప్రశాంత్ హర్రాస్‌సెంటలోని యూకే మోటర్స్‌లో గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ పోలీసులు శనివారం రాత్రి సోదాలు చేసి 98 గ్యాస్ సిలిండర్లు, 6 ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

డస్ట్‌బిన్ కవర్లు అందజేత

బక్రీదును పురస్కరించుకొని శనివారం బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి బడీమసీదు కమిటీ సభ్యులకు డస్ట్‌బిన్ కవర్లను అందించారు. శానిటేషన్ సూపర్‌వైజర్ హరినాథ్‌గౌడ్, ఆంజనేయులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్.చంద్రమోహన్, పాల్గొన్నారు.

- అంబర్‌పేట

వ్యర్థాలు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి

మెహిదీపట్నం: బక్రీద్ సందర్భంగా పేరుకుపోయే వ్యర్థాలను వెంటనే తరలించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శనివారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన జీహెచ్ఎంసీ సర్కిల్ -13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖతో బక్రీద్ ఏర్పాట్లపై చర్చించారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

కాచిగూడ,జూన్ 15: ముస్లింలు బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం పీఎస్‌లో మాట్లాడుతూ.. బస్తీ కమిటీలు శాంతి భద్రతలు కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. సమస్యలు తలెత్తితే 871 2660540లో సంప్రదించాలి.

లారీ యజమానులపై కేసులు పెట్టడం సరికాదు

రవీంద్రభారతి, జూన్ 15: ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు పేరూరు ఏటూరునాగరం మండలం పోలీసులు ఇసుక లారీలను తీసుకెళ్లి కాంట పెట్టకుండా డ్రైవర్స్ పైన, లారీ యజమానులపై అక్రమ కేసులు పెట్టడం మానివేయాలని రాష్ట్ర లారీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ డీజీపీ, మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. కొత్త పేట అసోసియేషన్ అధ్యక్షుడు నర్రి వెంకన్న , జగదీశ్‌యాదవ్, గుండు లింగన్నగౌడ్, పట్నం వెంకటేశ్‌గౌడ్, సుర్వి లింగస్వామిగౌడ్,చంద్రంగౌడ్, శేఖర్‌గౌడ్, పాండుగౌడ్ పాల్గొన్నారు.

వయోవృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించాలని స్టిక్కర్స్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

తెలుగు యూనివర్సిటీ, జూన్ 15 : వయోవృద్ధుల హక్కులకు భంగం కలిగించకుండా తనవంతు కృషిచేస్తానని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో శనివారం 12వ ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం జరిగింది. స్పీకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై.. పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడుతున్న నేటితరం వృద్ధులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ డాక్టర్ వై. భాస్కరరావు, జస్టిస్ బి. చంద్రకుమార్ వయోవృద్ధులు తమ హక్కులను కాపాడుకోవడానికి చట్టాలు కల్పించిన అవకాశాలు వివరించారు. మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రొఫెసర్ కోదండరాం, మాసన చెన్నప్ప వృద్ధుల హక్కులు, పరిరక్షణ, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. వయోధిక సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఆర్.నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. గాయని విమలక్క పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని బీజేపీ నాయకులు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ కోఠి ఈఎన్‌టీ దవాఖానలో రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. నాయకులు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, అనిల్ యాదవ్, సురేశ్ టోల్డి, కాజల్, రేణుక, నర్సింగ్ పాల్గొన్నారు.

- అబిడ్స్

సేవ చేసేందుకు ముందుకు రావాలి

అబిడ్స్, జూన్ 15 : పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్ అన్నారు. గోషామహల్ డివిజన్ పరిధిలోని దేవీనగర్ బస్తీలో బాలహనుమాన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా భారతి బృందం ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. బస్తీలలో వైద్య సదుపాయాలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి బృందం సభ్యులు సి. రామారావు, లింగం, అశోక్, బీజేపీ సీనియర్ నాయకుడు నరహరి, డాక్టర్ ఖాలీద్, డాక్టర్ భార్గవి, అసోసియేషన్ ప్రతినిధులు జగన్నాథ్‌సింగ్, గణేశ్‌సింగ్, మహేందర్‌సింగ్, మదన్‌సింగ్, సుధాకర్‌గౌడ్, అక్షయ్, సాహు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రతినిధులు సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రహమత్‌అలీ, అసోసియేట్ అధ్యక్షుడు హరిప్రసాద్, కోశాధికారి శ్రీనివాసరావు భట్టిని కలిసిన వారిలో ఉన్నారు. వాణిజ్య పన్నుల శాఖలో గతేడాది నుంచి హైర్ కార్స్ పేమెంట్, స్వీపర్లకు రావాల్సిన బకాయిల విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు. చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి హామీనిచ్చినట్లు తెలిపారు.

- అబిడ్స్

శ్రీశ్రీ స్ఫూర్తి కొనసాగుతుందని తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందాచారి అన్నారు. శనివారం శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో కవులు, రచయితలు ట్యాంక్‌బండ్‌పై శ్రీశ్రీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహన్ కృష్ణ, సహాయ కార్యదర్శి సలీమ, నాయకులు మహేశ్‌దుర్గే, ముజాహిద్‌రాజయ్య గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

- కవాడిగూడ

బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించండి

మెహిదీపట్నం, జూన్ 15 : గోల్కొండ కోట జగదాంబిక ఎల్లమ్మ ఆషాఢ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్‌గా తనకు అవకాశం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు ముంగి రఘుపాల్‌రెడ్డి అధిష్టానాన్ని కోరారు. 30 ఏండ్లుగా పార్టీకి పనిచేస్తున్న తనకు జూలై 7 న గోల్కొండ నుంచి ప్రారంభం కానున్న బోనాల ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని తెలిపారు.

ఎల్వోసీ అందజేత

ఆసిఫ్‌నగర్ గుడిమల్కాపూర్‌కు చెందిన కె.మహేశ్వరి దేవికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 2 లక్షలు మంజూరైనవి. ఎల్వోసీని శనివారం ఎమ్మెల్సీ మిర్జారహమత్‌బేగ్‌ఖాద్రి, యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం ఇన్‌చార్జి యాసర్ అరాఫత్‌తో కలిసి ఆమెకు అందజేశారు.

- మెహిదీపట్నం

రైలు ఢీకొని వాచ్‌మెన్ మృతి

కాచిగూడ, జూన్ 15 : పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని వాచ్‌మెన్ మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పూర్ణ చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహాబూబ్‌నగర్ జిల్లా, కొల్ల ఘనపురం మండలం, ఆగారం గ్రామానికి చెందిన బాలమైసయ్య కుమారుడు బింగి రాజు(22)శనివారం మలక్‌పేట-డబీర్‌పుర రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో వాచ్‌మెన్ అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my clients, **Mr. Kuntamalla Jai Prakash Santosh Kumar and Mrs. Shruthi Vodapalli,** this notice is hereby given to the general public that my clients are intending to purchase the property being Residential Flat No: 104, on First Floor of "PRASAD APARTMENTS", admeasuring 997.00 Sq.Fts., including common areas along with a car parking slot, together with an undivided share of land admeasuring 32.85 Sq.Yds., out of total land admeasuring 2300.00 Sq.Yds., constructed in the premises bearing House No: 5-9-296, situated at Church Road, Gunfoundary, Hyderabad from Mr. Piyush P. Mody who has in turn purchased the property vide Registered Sale Deed bearing Doc. No. 142 of 2015, dated 19.01.2015 from Mr. Sandeep U. Shah and Ms. Sapna Sophia Mrs. Sheela Ujwal Shah who claim to be the owners of the said property by virtue of being the only legal heirs of their mother Late. Mrs. Sheela Ujwal Shah;who has expired on 14.11.2009. However, the Death and Legal Heir Certificate of Late.Mrs. Sheela Ujwal Shahare not available as the said deceased person has expired in USA and no record of the same is available in India.

Further, my clients intend to purchase the property by availing a loan from M/s.DCB Bank Ltd; hence if any person/s or institution is having any valid objections, interest, right or title over the property mentioned herein above, they may contact the undersigned with all the relevant supporting documents within a period of 10 days from the date of this issue of notice; failing which my clients Mr. Kuntamalla Jai Prakash Santosh Kumar and Mrs. Shruthi Vodapalli will proceed with the transaction and objections if any; received thereafter will not be considered.

Sd/- **SRIRAM REGANI,** Advocate
Flat no.307, MNKS Vittals Central Court,
New Bhoiguda, Secunderabad-500003,
Cell : 9849781090 E-Mail:sriramregani@gmail.com